# జీవిత పరమార్థం

చంద్రుడు నీదేనంటావు

సూర్యుడు నీదేనంటావు

అడవుల్ని అణచివేసినా

నదులని అక్రమంగా బంధించినా

నీకు నువ్వేసాటి

భూమ్యాకాశాలేవో నీ జాగీరైనట్టు

కనిపించిందల్లా నీ సొంతమవ్వాలనుకుంటావు

కాగితం ముక్కల్ని(కరెన్సీ) సృష్టించుకుని

వాటి బలుపుతో కన్నూ మిన్నూ కానకున్నావు

నాలుగురోజులు ఆనందంగా గడపటానికి

భూమ్మీదకొచ్చినట్టులేదు

అమృతం తాగి అమరుడవైనట్టు

ఆ తాపత్రయమేమిటి?

నువ్వు సంతోషంగా వుండు

పది మందికీ అది పంచు

అదే జీవిత పరమార్థమని తెలుసుకో!

- ప్రతాప వెంకట సుబ్బారాయుడు

**"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"**

**చిరునామా:**

**ప్లాట్ నం:B-40**

**రోడ్ నం:4**

**జె జె నగర్**

**సైనిక్ పురిపోస్ట్**

**సికింద్రాబాద్**

**500 094**
**సెల్: 9393981918**